క్లుప్తంగా

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం


సురేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

దండేపల్లి: ఇటీవల లక్సెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపికైన, మండలంలోని కొర్విచెల్మకు చెందిన కార్కూరి సురేందర్‌ను ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, సీనియర్ సిటిజన్ సభ్యుడు మౌళి, నర్సయ్య, లచ్చయ్య, జనార్దన్, బాలయ్య, పెద్ద య్య, లచ్చన్న, మల్లయ్య, శంకరయ్య, బాపు, నారాయణ, పోచయ్య, మల్లేష్, మురళీ, గట్టయ్య, సాంబయ్య, పాల్గొన్నారు.

అరణ్యం మూవీ ట్రైలర్ విడుదల

మంచిర్యాలఅర్బన్: టీఎమ్ క్రియేషన్ బ్యానర్‌పై అనసూర్య సమర్పణలో మహేష్ నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ అరణ్యం మూవీ ట్రైలర్‌ను ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్‌గౌడ్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ తిరుపతి వర్మ, నటీనటులు మహేష్, స్పందన, ప్రవళిక, సుమన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాచన్‌పల్లిలో పోషణ్ పక్వాడ


పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట సెక్టార్‌లోని కాచన్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడలో భాగంగా ఆదివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వాడకంపై, వాటి లాభాల గురించి తెలియజేశారు. కిశోర బాలికలు, గర్భిణులకు, బాలింతలకు రక్తహీనత గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి కిరణ్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నీరజ, ప్రవీణ, లక్ష్మి, మల్లీశ్వరి, పద్మ, మల్లమ్మ, స్వరూప, సునంద, సుమలత, సుగుణ, అమృత పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తాండూర్: మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 280మంది విద్యార్థులు, తాండూర్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో 227మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో మొత్తం 507మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఎంఈవో ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన కోరారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.30
పచ్చిమిర్చి	60
చిక్కుడు కాయ	90
బీరకాయ	100
వంకాయ	40
కాకరకాయ	80
బెండకాయ	60
అలసంద	50
దొండకాయ	70
సోరకాయ	20
ఆకుగోబి	50
పూగోబి	60
క్యారెట్	60
క్యాప్సికం	90
పాలకూర	40
తోటకూర	40
ములక్కాయ	90

- మంచిర్యాలఅగ్రికల్చర్



పల్లె పులకించేలా.. ప్రకృతి మెచ్చేలా

- పచ్చదనంతో కళకళలాడుతున్న పల్లెప్రకృతి వనాలు


తాళ్లపేట పల్లెప్రకృతి వనం

దండేపల్లి: గ్రామాల్లో జీవవైవిధ్యం పెంపొందించేలా పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం దండేపల్లి మండలంలో క్రమక్రమంగా నెరవేరుతోంది. మండలంలోని 31 పంచాయతీల్లో అనుబంధ గ్రామాలను కలుపుకుని, 52పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. అన్నింటికీ విశాలమైన ప్రభుత్వ స్థలాలు గుర్తించి, అందులో అనేక రకాల మొక్కలు నాటి పార్కులుగా ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కల రక్షణపై పంచాయతీ పాలకులు, అధికారులు పత్యేక శ్రద్ధ వహించడంతో, మండుటెండల్లోను పల్లె ప్రకృతివనాలు కనువిందు చేస్తున్నాయి. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన పార్కుల పచ్చదనం, పల్లెల్లోనూ పల్లెప్రకృతి వనాల్లో ఉట్టిపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రజలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో గ్రామాలకు పచ్చని ప్రకృతిశోభ సంతరించుకుంది. పల్లెప్రకృతి వనాలపై శ్రద్ధ చూపని కొన్నిచోట్ల మాత్రం కళావిహీనంగా ఉన్నాయి. మండలంలో చాలా చోట్ల పల్లెప్రకృతి వనాలు పచ్చదనంతోనే కళకళాడుతున్నాయి.


నాగసముద్రం పల్లెప్రకృతి వనం


రాజుగూడ పల్లెప్రకృతి వనం

పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. పట్టణ పరిధిలోని విలేజ్ నస్పూర్ టర్నింగ్ నుంచి తాళ్లపల్లి వరకు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో రూ.కోటి 88లక్షల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లయ్య, పూదరి కుమార్, నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, హైమద్, మందమల్లారెడ్డి, రఫిక్ ఖాన్, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావ్ ఆదివారం భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 14వ వార్డులో రూ.30లక్షలు, 36వార్డు జన్మభూమి నగర్‌లో రూ.30లక్షలు, 25వ వార్డు ఇస్లామ్‌పూరలో రూ.30లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముకేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపోరాటాలతోనే సమస్యలు పరిష్కారం'


మాట్లాడుతున్న చంద్రశేఖర్

బెల్లంపల్లి: ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ) బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి గంగారాం నగర్‌కు చెందిన 50మంది ఆదివారం సీపీఐలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ గంగారాంనగర్ శాఖ కార్యదర్శిగా దురిశెట్టి సంతోష్, సహాయ కార్యదర్శిగా బన్న గంగారాం, కోశాధికారిగా ఇప్ప రమేష్‌ను ఎన్నుకున్నారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయని, వీటి పరిష్కారం కోసం పోరాటాలు సాగించడానికి కార్యాచరణ తయారు చేస్తున్నామన్నారు. త్వరలోనే అసెంబ్లీ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టబోతున్నట్లు, ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, పట్టణ సీపీఐ కార్యదర్శి డీఆర్ శ్రీధర్, జిల్లా సమితి సభ్యులు జీసీ మాణిక్యం, బెల్లంపల్లి మండల సీపీఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, సోని, తిలక్, సుదర్శన్, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి


జన్నారం: విగ్రహం వద్ద నాయకుల నివాళి


కాసిపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

జన్నారం: బహుజన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, నాయకులు చిన్న గౌడ్, భూమగౌడ్, తిరుమల్, అంజాగౌడ్, లింగాగౌడ్, శంకరయ్యగౌడ్, లక్ష్మణ్, మల్లిఖార్జున్, వెంకగౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని కొండపూర్ చౌరస్తాలో ఆదివారం బహుజన పోరాటయోదుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మండల తుడుందెబ్బ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, గౌడసంఘం సీనియర్ నాయకులు నేరెల్లి బుగ్గయ్య, పడాల మల్లేష్, పోడేటి సుమన్‌గౌడ్, మండల మోకు దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

జైపూర్: యువత చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు సహకరించాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. మండలంలోని నర్వ గ్రామంలో ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ, డయల్ 100, షీటీమ్స్, సైబర్ క్రైంపై యువతకు అవగాహన కల్పించారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్స్, టీ షర్ట్స్ అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోదారి రమాదేవి, సర్పంచ్ దూట రాజ్‌కుమార్, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టాల నాగరాజు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కాసిపేట: చిన్నపొదుపు దార్లకు వడ్డీరేట్ల పెరుగుదల పరిణామాలు మేలు చేస్తాయని, పోస్టాఫీస్‌లో భారీగా పెరిగిన వడ్డీ రేట్లను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్‌శాఖ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బెల్లంపల్లి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ త్రైమాసికానికి సంబంధించి పోస్టల్ పథకాలపై వడ్డీ రేట్లను 0.1శాతం నుంచి 0.7శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్‌పై 7శాతం నుంచి 7.7శాతానికి, సుకన్య సంవృద్ధి ఖాతాలపై 7.6నుంచి 8శాతానికి, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం పై 8శాతం నుంచి 8.2శాతానికి, కిసాన్ వికాస్ పత్రపై 7.2నుంచి 7.5శాతానికి, రికరింగ్ డిపాజిట్లపై 5.8శాతం నుంచి 6.2శాతానికి, ఒక ఏడాది ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.6నుంచి 6.8శాతానికి, రెండేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.8శాతం నుంచి 6.9శాతానికి, మూడేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.7శాతం నుంచి 7శాతానికి, ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7నుంచి 7.5శాతానికి, నెలవారి ఆదాయ పథకంపై 7.1శాతం నుంచి 7.4శాతానికి, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకంపై 7.1శాతం, సేవింగ్స్‌పై అన్ని బ్యాంకుల కంటే ఎక్కువగా 4శాతం వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు. పోస్టాఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా కొత్త ఖాతాల ప్రారంభం, పాత సేవింగ్ ఖాతాల పునరుద్ధరణకు ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ సమావేశం


గోదావరి నది వద్ద పూజలు చేస్తున్న సభ్యులు

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. మంచిర్యాల పట్టణ శివారులోని గోదావరినదిలో గంగాదేవికి పూజలు చేసి, నూతనంగా ఏర్పాటైన 4మత్స్యపరిశ్రమ సహకార సొసైటీ సభ్యులు గోదావరి నదిలో చేపల వేట ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్య పరిశ్రమ సహకార సొసైటీ పట్టణ అధ్యక్షుడు తూటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వం చెరువులు, నదుల్లో చేపల వేట కోసం అనుమతులు ఇచ్చిందని, ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


ఆర్‌కేపీలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఘనంగా మట్టల ఆదివారం

రామకృష్ణాపూర్: మట్టల ఆదివారాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సీఎస్ఐ సేయింట్ పీటర్స్ చర్చి ఆధ్వర్యంలో కార్మికవాడల్లో మట్టలతో ర్యాలీ చేపట్టారు. క్రైస్తవ భక్తి గీతాలను ఆలపిస్తూ ఖజ్జూరపు మట్టలను ఊపుతూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ఆరాధనలో పాస్టర్ జాషువా దైవసందేశాన్ని అందించారు.

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మట్టల ఆదివారం వేడుకలను క్రైస్తవ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈత, ఖర్జూర మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. చర్చిల్లో ఆరాధనా కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో ప్రెస్‌బిటర్ ఇన్‌చార్జి రెవ శీలం వరప్రసాద్, సంఘ పెద్దలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, సత్యానందం, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మందమర్రిలో పలు చర్చిల పాస్టర్ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. సీఎస్ఐ చర్చి పాస్టర్ జర్మియ ఆధ్వర్యంలో సింగరేణి హైస్కూల్ నుంచి క్రీస్తు విశ్వాసులు మట్టలు పట్టుకుని ప్రదర్శనతో పాటలు పాడుతూ చర్చికి చేరుకుని, ప్రత్యేక ప్రార్థన చేశారు. మానవాళి రక్షణ కోసం క్రీస్తు మరణించి పుణరుద్ధానుడయ్యారని పాస్టర్ బోధించారు.


మందమర్రిలో...


దండేపల్లి: మట్టలతో క్రైస్తవ భక్తులు

హనుమాన్ ఆలయంలో మహాయాగం



మంచిర్యాలఅర్బన్: స్థానిక లేబర్‌కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం అఖిల భారత హనుమత్ దీక్షా పీఠాధిపతులు దుర్గాప్రసాద్‌స్వామిజీ ఆధ్వర్యంలో 155వ అష్టోత్తర శతకుండాత్మక హనుమత్ మహాయాగం నిర్వహించారు. 108హోమగుండాలతో చేపట్టిన మహాయాగంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పద్మ చంద్రశేఖర్, కౌన్సిలర్లు గాదె సత్యం, మహేశ్వరి, నిర్వాహక కమిటీ సభ్యులు కొమురయ్య, సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

భైరవస్వామికి భక్తుల పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లిలోని భైరవ ఆలయంలో భైరవస్వామికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. కాళీకమాతకు హారతులతో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, చెన్నూర్ పట్టణానికి చెందిన మార్వాడీలు కుటుంబసభ్యులతో తరలివచ్చి స్వామివారికి నైవేద్యాలతో పుష్పాలంకరణ, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.

ఘనంగా మన్యసుత్ర హోమం


గర్మిళ్ల ఆలయంలో చేపట్టిన హోమం

మంచిర్యాలఅర్బన్: స్థానిక గర్మిళ్ల ఆంజనేయ ఆలయంలో ఆదివారం లోక కల్యాణార్థం మన్యసుత్ర హోమం నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులతో హనుమాన్‌చాలీసా జరిపారు. అర్చకులు దీక్షిత్‌శర్మ, శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, కౌన్సిలర్ సుంకరి శ్వేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ప్రచారం

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని నార్లపూర్‌లో ఆదివారం వైఎస్సార్‌టీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌టీపీని గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు అజీమొద్దీన్, నాయకులు ప్రభుదేవ్, రాజేంద్రప్రసాద్, కవిరాజ్ సాయికిశోర్, శ్రీనివాస్, జావేద్‌పాషా తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

పాతమంచిర్యాల: భవన నిర్మాణ కార్మికుడు బండి రాజు అనారోగ్యంలో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు రూ.80వేల నగదును రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దెబ్బటి శ్రీనివాస్, కార్యదర్శి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కొండగట్టుకు పాదయాత్ర

తాండూర్: మండలంలోని ద్వారకాపూర్ గ్రామానికి చెందిన హన్‌మాన్ మాలధార భక్తులు ఆదివారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. గ్రామంలో ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. స్వాముల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఊరి పొలిమేర వరకు వచ్చి సాగనంపారు.

భీమిని: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్, మెట్‌పల్లి, కన్నెపల్లి, టేకులపల్లి గ్రామాలకు చెందిన హన్మాన్ స్వాములు పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. మూడు రోజులు పాదయాత్ర చేసి 6వ తేదీన కొండగట్టులో మాలవిరమణ చేయనున్నట్లు స్వాములు పేర్కొన్నారు.

మార్బుల్‌స్టోన్ పాలీష్‌స్టోన్ వర్కర్స్ అసోసియేషన్ ఎన్నికలు

పాతమంచిర్యాల: మంచిర్యాల పట్టణ మార్బుల్ స్టోన్ పాలీష్‌స్టోన్ వర్కర్స్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా మేరుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే అబ్దుల్, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, కోశాధికారిగా ఇలియాజ్ ఎన్నికయ్యారు.

రోడ్లకు మహర్దశ

- కొత్తరోడ్ల నిర్మాణానికి రూ.2.40కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


రాపల్లి పునరావాస కాలనీకి వెళ్లే రహదారి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని రోడ్లకు ఎట్టకేలకు మోక్షం లభిస్తోంది. మండలంలోని దాదాపు ఏడు రోడ్లు 20కిలోమీటర్లకు పైగా దెబ్బతిన్నట్లు గుర్తించిన పంచాయతీ రాజ్ శాఖ ప్రభుత్వానికి నివేదించింది. రోడ్ల మరమ్మతు, నూతన రోడ్లకు గాను రూ.2.40 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇప్పటికే గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు.

రోడ్ల నిర్మాణాలకు కేటాయింపులు ఇలా..

హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి, కర్ణమామిడి, రాపల్లి, గఢ్‌పూర్, నంనూర్ గ్రామాల్లో నూతన బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు విడుదలయ్యాయి. మరో నెల రోజుల్లోపు పనులు పూర్తి చేసేలా కార్యచరణ సిద్ధం చేశారు. హాజీపూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి పడ్తనపల్లి గ్రామ శివారు వరకు రూ.57లక్షలు, గ్రామ పంచాయతీ నుంచి పడ్తనపల్లిలోని వైకుంఠధామం వరకు రూ.28లక్షల 80వేలు, జాతీయ రహదారి నుంచి కర్ణమామిడి గ్రామ శివారు వరకు రూ.54లక్షలు, జాతీయ రహదారి నుంచి నంనూర్ గ్రామ శివారు వరకు రూ.36లక్షలు, జాతీయ రహదారి నుంచి రాంపూర్ గ్రామ శివారు వరకు రూ.28లక్షల 60వేలు, జాతీయ రహదారి నుంచి రాపల్లి గ్రామ శివారు వరకు రూ.9లక్షల 80వేలు, గఢ్‌పూర్ గ్రామంలో రూ.26లక్షలతో ఈ బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నారు.